మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

# నకిలీగాళ్లపై నజర్..!



**మహబూబ్‌నగర్‌ను నకిలీ విత్తన రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ముందుకు సాగుతున్నారు. నిరంతనం తనిఖీలు చేస్తూ నకిలీగాళ్లపై నజర్ పెడుతున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఆరు విత్తన ప్రాసెసింగ్ యూనిట్లలో తనిఖీ చేపట్టి రికార్డులను పరిశీలించారు. శాంపిల్స్ తీసుకొని హైదరాబాద్‌లోని సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. 2021లో 29 కేసులు నమోదు కాగా, గత ఏడాది కేవలం ఒక కేసు ఫైల్ చేశారు. ఈ యేడాది ఇప్పటికీ ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.**

***మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 18, ప్రభాతవార్త***



భూత్పూర్ విత్తన ఉత్పత్తి యూనిట్‌లో తనిఖీ చేస్తున్న ఎస్పీ నరసింహ, డీఏవో వెంకటేశ్



విత్తన ఉత్పత్తి కేంద్రంలో శాంపిళ్లను పరిశీలిస్తున్న టాస్క్‌పోర్స్, వ్యవసాయ శాఖ బృందం

- **ఆ దిశగా చర్యలు చేపడుతున్న అధికారులు**
- **కట్టుదిట్టమైన నిరంతర నిఘా వ్యవస్థ ఏర్పాటు**
- **పోలీస్,వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయం**
- **నిరంతరంగా తనిఖీలు చేపడుతున్న ప్రత్యేక బృందాలు**
- **జిల్లాలో 303 విత్తన డీలర్లు, 6 ప్రాసెసింగ్ యూనిట్లు**

రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు,జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వానకాలం -2023కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై సర్కార్ చర్యలు తీసుకుంటున్నది. ఈవానకాలం సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నది.

**మహబూబ్‌నగర్ జిల్లాలో నకిలీ విత్తనాల పట్టుబడ్డ కేసుల వివరాలు..**

| సంవత్సరం | కేసులు | పట్టుబడ్డ విత్తనాలు | ఎంత విలువ |
|---|---|---|---|
| 2021 | 29 | 800 క్వింటాళ్లు | రూ.48లక్షలు |
| 2022 | 01 | 2.7 క్వింటాళ్లు | రూ.3.5లక్షలు |

**తనిఖీలు ఇలా..** నకిలీ విత్తనాల ఆనవాళ్లు కూడా లేకుండా చేసేందుకు వ్యవసాయశాఖ,పోలీస్ శాఖ సంయుక్తంగా నిరంతరంగా కృషి చేస్తున్నది. నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండడంతో నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లను హడలెత్తిస్తున్నారు. ఫిబ్రవరి,మార్చి నెలలోనే విత్తనాలు తయారు చేస్తారు. ఈ క్రమంలో ఫిబ్రవరి నుంచే తనిఖీలు ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 303 మంది విత్తనడీలర్లు (షాపులు),భూత్పూర్‌లో 6పత్తి ప్రాసెసింగ్ యూనిట్లు,3 కో-మార్కెటింగ్ యూనిట్లు ఉన్నాయి.

● ఏవోలను టీంలుగా చేసి మార్చి 23న వందశాతం తనిఖీలు చేశారు. విత్తన లైసెన్స్, రికార్డులు, దుకాణాల అనుమతి ఇతర పూర్తి వివరాలను పరిశీలించారు. ఎక్కడైనా అనుమతి లేని, రికార్డులు సరిగా మెంటైన్ చేయని వారికి మెమోలు జారీ చేశారు.

● వ్యవసాయ శాఖకు చెందిన ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీ, ఏవోతో కలిసి మార్చి 6న క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

● పోలీసు శాఖ సమన్వయంతో కలిసి మండలాలకు నాలగు టాస్క్‌ఫోర్స్, జిల్లాకు ఒక టాస్క్ ఫోర్స్‌తో కలిపి మొత్తం 5 బృందాలుగా చేశారు. మార్చి 13,14వ తేదీల్లో తనిఖీలు నిర్వహించారు. 25రకాల పత్తి విత్తనాలను పరిశీలించి, 30షాంపిళ్లను తీసిన సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు.

● మార్చి25న టాస్క్ ఫోర్స్ టీంలతో కలిసి ఎస్పీ నరసింహ, డీఏవో వెంకటేశ్ సిబ్బందితో కలిసి నాలుగు ప్రాసెసింగ్ యూనిట్లను తనిఖీలు చేసి, 20శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపించారు.

● ఏప్రిల్ 25న ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రాములు ఆధ్వర్యంలోని వ్యవసాయ శాఖ అధికారులు 5 బృందాలుగా ఏర్పడి భూత్పూర్ మండలం పరిధిలోని 5పత్తి విత్తన కేంద్రాలైన వసంత సీడ్స్,సాయి తేజ సీడ్స్,ఆద్యా సీడ్స్,సుదివ్య సీడ్స్,మవాసా సీడ్స్‌లో ఎనిమిది రకాల రికార్డులను తనిఖీ చేశారు.

– మే 13న భూత్పూర్ మండలంలోని సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్లను ఎస్పీ నరసింహ, డీఏవో వెంకటేశ్ కలిసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

విత్తన పాసెసింగ్,డీలర్లకు ఉండాల్సిన పత్రాలు..

విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వాహకులు తప్పనిసరిగా పలు రికార్డులను, పత్రాలను కలిగి ఉండాలి. స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ రిజిస్టర్, ప్యాకింగ్ లేబుల్స్,బల్క్ స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, డెలివరీ చలాన్స్, ప్రాసెసింగ్ రిజిస్టర్ ఇలా ఎనిమిది రకాల రికార్డులను తప్పనిసరిగా కలిగి ఉండాలి.

**నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు..**



నకిలీవిత్తనాలు విక్రయించినా, నిల్వఉంచినా, ఇతర ప్రాం తాలకు సరఫరా చేసినా కేసులు నమోదు చేస్తాం. భూత్పూర్‌లోని విత్తన ఉత్పత్తి కేంద్రాలను ప్రత్యేక బృందాలతో ఇప్పటికే పలు మార్లు తనిఖీ చేయిచాం. శాంపిళ్లను సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించాం. నకిలీ అని తేలితే యూనిట్‌ను, సదరు విత్తన కంపెనీలను సీజ్ చేస్తాం.

*– నరసింహ, ఎస్పీ, మహబూబ్‌నగర్*

**లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనండి**



మా తరఫున మేము వంద శాతం నకిలీ విత్తనాల అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వారానికి ఒకసారి తనిఖీలు నిర్వహిస్తున్నాం. రైతులు మాత్రం లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి. బిల్లు తప్పనిసరి తీసుకోవాలి. గ్రామల్లోకి ఎవరైనా వచ్చి విత్తనాలు అమ్మితే అస్సలు కొనొద్దు. అలా ఎవరైనా చేస్తే వ్యవసాయ శాఖ అధికారులకుగానీ, పోలీసులకుగానీ సమాచారం ఇవ్వాలి.

*– వెంకటేశ్,డీఏవో, మహబూబ్‌నగర్*

# అఖిలపక్షాల అధ్వర్యంలో దేవరకద్ర బంద్ విజయవంతం..!

**- రైల్వేగేటు మూసివేయరాదని పట్టణప్రజల అందోళన - కొత్తబస్టాండు వద్ద ధర్నా - పరిస్థితిని సమీక్షించిన సిఐ రజితారెడ్డి**



దేవరకద్రలో బంద్‌కారణంగా మూతపడ్డ దుకాణాలు



దేవరకద్రలో ధర్నా చేస్తున్న వారితో మాట్లాడుతున్న సిఐ రజితారెడ్డి

**దేవరకద్ర,మే18 ప్రభాతవార్త:**దేవరకద్రలోని రైల్వేగేటును మూసివేసినందుకు నిరసనగా అఖిలపక్షాల అధ్వర్యంలో గురువారం దేవరకద్రలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది.దేవరకద్రలో రాయచూర్ అంతరాష్ట్ర రహదారిపై కర్నూల్-హైద్రాబాద్ రైల్వేలైన్‌పై ఉన్న రైల్వేగేటుపై రూ.24కోట్లతో ఆర్ఓబి వంతెనను నిర్మించారు.ఈవంతెనను ఇటీవల ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిఅధ్వర్యంలో మంత్రులువేములప్రశాంత్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. అయితే వంతెన ప్రార ంభం కావడంతో స్థానిక రైల్వేగేటును బుధవారం రాత్రి రైల్వే అధికారులు మూసివేశారు.దీంతో పట్టణంమధ్యలో ఈరైల్వేగేటు ఉండటంతో ప్రజలు,వ్యాపారస్థులు ఇబ్బందుల పాలయ్యారు.దేవరకద్ర రెండు భాగాలుగా విడిపోయినట్లైంది. దీంతో రైల్వేగేటు మూసివేయడానికి నిరసనగా దేవరకద్ర బంద్‌కు పట్టణప్రజలు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ ప్రజలు,వ్యాపారస్థులతో పాటు అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.ఈబంద్‌కు పట్టణప్రజల నుండి మంచి స్పందన లభించింది.వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తమ దుకాణాలు,హోటళ్ళను మూసి ఉంచారు.దీంతో ఎప్పుడు ప్రజలతో కళకళలాగే ప్రధాన వ్యాపార కూడళ్ళు జనం లేక వెలవెలబోయాయి.ఈ బంద్‌ను సిఐ రజితారెడ్డి పర్యవేక్షించారు.ఎస్ఐ వెంకటేశ్ అధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పట్టణప్రజల ఆందోళన..** దేవరకద్రలోని ఈ రైల్వేగేటును యధావిధిగా అలాగే తెరిచే ఉంచాలని కోరుతూ దేవరకద్రలో అచలపక్షాల అధ్వర్యంలో పట్టణప్రజలు ఆంధోళనకు దిగారు.ఈ సందర్భంగా స్థానిక భవిత జూనియర్ కళాశాల సమీపంలో రోడ్డుపక్కన టెంట్ వేసి శాంతియుతంగా పట్టణప్రజలు అచలపక్షాల అధ్వర్యంలో దర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్,సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,ప్రజాసంఘాల నాయకుడైన సాంభశివుడు, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవన్నసాగర్,భీంరెడ్డి,ఉపసర్పంచ్ రాందాసు,కొండశ్రీనివాస్‌రెడ్డి,కృష్ణంరాజు, దోమహరికాంత్,వ్యాపారసంఘాలనాయకులు ప్రసంగించారు.రైల్వేగేటు యధావిధిగా తెరచి ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలతో పాటు యువకులు,వ్యాపారస్థులు,యూత్‌నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**స్టేషన్‌మాస్టర్‌కు వినతిపత్రం అందజేత..** దేవరకద్రలో ధర్నా అనంతరం అచలపక్షాల అధ్వర్యంలో పట్టణప్రజలు రైల్వేస్టేషన్‌కు వెళ్ళి రైల్వేగేటును మూసివేయరాదని అక్కడ స్టేషన్‌మాస్టర్‌కు ఓ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ వినతిపత్రాన్ని రైల్వే జనరల్ మేనేజర్‌కు పంపించాలని వినతిపత్రాన్ని అయనకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,వ్యాపారస్థులు,ప్రజాసంఘాల నాయకులు,యువకులు,యూత్‌నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రాజానగరంలో .. చుం చుం బాబా...!

- మెడలో కొరడా...చేతిలో కత్తి...
- చంటి పిల్లలను మోకాలితో తొక్కుతున్న వైనం...
- ఒక్క నిమ్మకాయ మంతరిస్తే రూ.2వేల రూ॥లు
- ప్రజల అమాయకత్వమే ఆసరాగా వైద్యం పేరుతో వేల రూ॥ల దోపిడి



నెమలికట్టతో మంత్రం చేస్తున్న చుం చుం బాబా

**వనపర్తి ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటి పరిధిలోని రాజనగరం శివారులో చుం చుం బాబా ఆగడాలు రోజు రోజుకు శృతి మించి పోతున్నాయి. వైద్యం పేరుతో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ వేలకు వేల రూ॥లు గుంజుతూ గడుపుతున్నారు. ఒక చేతిలో కత్తి, మెడలో కొరడా మరో చేతిలో నెమలి కట్టను పెట్టుకొని అక్కడికి వచ్చే అమాయక మహిళలను చిన్నారులను భయబ్రాంతులకు గురి చేస్తూ పెద్ద ఎత్తున అరుపులు అరుస్తూ చంటి బిడ్డలను నేలపై పడుకోబెట్టి వారిపై అటు ఇటు దాటుతూ చంటి బిడ్డల చాతిపై మోకాలు మోపుతూ వైద్యం పేరుతో చిత్రహింసలు పెడుతున్న అటు పోలీసులకు, ఇటు రెవెన్యూ అధికారులకు ఈ వ్యవహారం తెలియకపోవడం శోచనీయం. ఆలుమగలు కొట్లాడిన మహిళల భర్త పోటో తెచ్చి ఇస్తే భర్త సదరు మహిళతో మంచిగా ఉండే విధంగా మంత్రిస్తానని, పిల్లలు కాకపోయినా పిల్లలు పుట్టేటట్లుగా వైద్యం చేస్తానని, నెమలికట్టతో మహిళలను, చిన్నారులను కొడుతున్నాడు. అనారోగ్యానికి గురైన వారికి వైద్యం చేస్తానని, వారిని ఇక్కడికి తీసుకు రాకపోయిన ఇంటి దగ్గర ఉన్నప్పటికి తాను ఇచ్చే నిమ్మకాయలను తీసుకెళ్లి వారికి ఇస్తే రోగం నయమవుతుందని, ఒక్కొ నిమ్మకాయ మంతరిచ్చి ఇస్తే వెయ్యి రూ॥ల నుంచి రూ.2వేల దాక అమాయక ప్రజల నుంచి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి ఈ తతంగం వైద్యం పేరుతో దోపిడి చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కంప్యూటర్ యుగంలో కూడా ఇంటర్నెట్ ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి అయినప్పటికి ఇలాంటి చుం చుం ప్రజలను మహిళలను వైద్యం పేరుతో ఇబ్బందులకు గురి చేయడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. సదరు చుం చుం బాబాకు రాజనగరం గ్రామానికి చెందిన ఒక మాజీ ప్రజా ప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉండటంతో బాబా చుం చుం బాబా ఆగడాలు రోజు రోజుకు శృతి మించి పోతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు బాబా చర్యలపై నిఘా ఉంచి అమాయ ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



చిన్నారులపై మోకాలితో మంత్రం చేస్తున్న చుం చుం బాబా

## టిఎస్‌బిపాస్ ద్వారా లే అవుట్ అనుమతులు పొందవచ్చు..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మే 18 ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సమావేశ మందిరంలో టిఎస్‌బి పాస్‌పై గురువారం అవేర్నెస్ ప్రోగ్రాం తదితర అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. నారాయణపేట, కోస్గి, మక్తల్ పట్టణాలలో టీఎస్పీపాస్ ద్వారా లే అవుట్ అనుమతులు పొందవచ్చని తెలిపారు.భవన నిర్మాణాలకు లేఅవుట్‌కమిటి ద్వారా ముందస్తు అనుమతులు చేసుకోవాలన్నారు. లే అవుట్ ఉన్న స్థలాలను క్రమబద్ధీకరించాలని తెలిపారు. కొత్తవారు అన్నివిధాల అనుమతులు తీసుకుని లేఅవుట్ చేసుకోవచ్చని తెలిపారు. భవన అనుమతులు డాక్యుమెంట్ డ్రాఫ్ట్ లే అవుట్ తప్పక ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మున్సిపల్ కమిషనర్లు సునిత, మల్లికార్జున్, డిటిలు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతిలో మిల్లర్లు పేచి పెడితే చర్యలు తప్పవు...

**-అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్**



3లో

# 70 ఏండ్లలో కరెంటు ఇవ్వలె..!

- రైతు బాధలు గత ప్రభుత్వాలకు పట్టలె
- కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో .. ఎక్కడైనా తెలంగాణ స్థాయి పింఛన్లు ఇస్తున్నారా
- హన్వాడ మండల కేంద్రంలో బిజెపి, దివ్యాంగ సంఘం నాయకులు
- బిఆర్ఎస్ పార్టీలో చేరికల సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 18 ప్రభాతవార్త :** 70 ఏళ్లుగా అధికారంలో ఉన్న పార్టీలో అన్నదాతకు కనీసం కరెంటు కూడా సక్రమంగా ఇవ్వకుండా గోస పెట్టాయని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గత ప్రభుత్వాలకు రైతుల బాధలే పట్టలేదని తెలిపారు. అధికారాన్ని వెలగబెట్టిన పార్టీలు వ్యవసాయానికి పగలు మూడు గంటలు, రాత్రి మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి అన్నదాతను ఆగం చేశాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి హన్వాడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మేడి నర్సింహులుతో పాటు అదే పార్టీకి చెందిన కొండా శ్రీనివాస్, రాజేష్‌రెడ్డి,కొండా రమేష్, బాలరాజ్, మల్లేష్,ఎర్రగొల్ల తిరుపతయ్య సహా 50 మంది, హన్వాడ మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వీరేష్‌కుమార్ ఆధ్వర్యంలో మరో 50 మంది హన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. తెలంగాణలో అర్హులైన వృద్ధులకు నెలకు రూ. 2016, దివ్యాంగులకు రూ. 3016 పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. దేశంలో కాంగ్రెస్, బిజెపి అధికారంలోకి ఉన్న ఏ రాష్ట్రంలోనైనా తెలంగాణలో ఇస్తున్న విధంగా పింఛన్లు అందిస్తున్నారా అని మంత్రి ప్రశ్నించారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ సంక్షేమ పథకాలు ఎక్కడైనా అమలవుతున్నాయా అని మంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకుండా చేస్తోందని తద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశ సంపాదనంతా అంబానీ, ఆదానీలకు దోచిపెడుతూ తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్ పార్టీలోకి క్యూ కడుతున్నాయని మంత్రి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కష్టపడి పని చేసే వాళ్లను కంటికి రెప్పలా చూసుకుంటుందని పేర్కొన్నారు.

**మున్సిపాలిటీని తలపిస్తున్న హన్వాడ...**

హన్వాడ మండల కేంద్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని పట్టణాన్ని తలపించేలా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. భూత్పూర్, చించోలి జాతీయ రహదారిలో భాగంగా హన్వాడ నుంచి మహబూబ్‌నగర్ వరకు ఏర్పాటు చేస్తున్న బైపాస్ వల్ల ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయన్నారు. దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న ఐటి కం ఎనర్జీ పార్కులో స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని హన్వాడ నుండి నేరుగా బస్సుల్లో వెళ్లి ఉద్యోగాలు చేసుకుని తిరిగి సాయంత్రానికి ఇంటింటికి వచ్చేలా అవకాశాలు కల్పిస్తామన్నారు. మండల కేంద్రంలో రెండు బిసి, ఒక ఎస్సీ గురుకులాలు ఏర్పాటు చేశామని త్వరలోనే జూనియర్ కళాశాల ప్రారంభమవుతుందన్నారు. గ్రంథాలయం కూడా మంజూరైందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. హన్వాడ మండల కేంద్రం ఒక చిన్న మున్సిపాలిటీ స్థాయిలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల రమణారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, ముడా డైరెక్టర్ కొండా లక్ష్మయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ కృష్ణయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు మన్నన్, వైస్ ఎంపిపి లక్ష్మిమోహన్ నాయక్ పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:**రాజాపూర్ మండలం కల్లేపల్లి గ్రామ పంచాయతీలోని బచ్చిరెడ్డి కుంటతండాలో కాట్రావత్ వాల్యా(95) అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలిసిన బీఆర్ఎస్‌పార్టీ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డికి తెలియడంతో స్పందించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.5వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు గురువారం తండాకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు. అదేవిధంగా రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన బాలమ్మ(60) మృతి చెందడంతో అభిమన్యు యువసేన సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, ఎంపీటీసీ రఘునందన్, వార్డు సభ్యురాలు ఆవంచ రాములమ్మ, బీఆర్ఎస్ నాయకులు బిచ్చునాయక్, సర్పంచ్ కవితారాం గోపాల్, చందర్‌నాయక్, బండ శ్రీను, జన్యా, హాతిరాం, వెంకటేశ్ పాల్గొన్నారు.



# మహిళా విజేతకు ఎలక్ట్రిక్ స్కూటీ..

**- అసెంబ్లీ స్థాయి విజేతలకు ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు**

**- జూన్2న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:**తెలంగాణ నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తి తెలంగాణ యువశక్తిని మేలుకొల్పే దిశగా జూన్ 2న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నియోజకవర్గాల పరిధిలోని యువత, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనే యువత 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని , అనంతరం వెంటనే వెబ్ లింక్‌ను పొందుతారని తెలిపారు. అసెంబ్లీ మహిళా టాపర్‌కు ఎలక్ట్రిక్ స్కూటీ బహుమతిగా అందజేస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతి కింద ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతి కింద ట్యాబ్‌తో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఇలా 10 స్మార్ట్ వాచ్‌లు, 10 ఇయర్ పాడ్‌లో, 10 హార్డ్ డ్రైవ్‌లు, 10 పవర్ బ్యాంకులు ప్రోత్సాహక బహుమతులుగా అందజేస్తామన్నారు. 16నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని పూర్తి వివరాలకు సెల్ 8142903456 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్కూర్, మే18 ప్రభాతవార్త :** జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి వినోదం ఆడుతూ పాడుతూ నేర్చుకుందాం కార్యక్రమాన్ని ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో గ్రామ సర్పంచ్ యశోదమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల సర్పంచ్ యశోదమ్మ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేయకుండా గతంలో నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకునే విధంగా మన కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 రోజులు ప్రతిరోజు ఉదయం 9 గం.లనుండి 11గం.లవరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందుకుగాను విద్యార్థులకు బోధించాల్సిన విషయాలపై వాలంటీర్లకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా పాఠ్యాంశ విషయాలు బోధిస్తూనే, ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం మొదలైన ఉత్సాహ భరితమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి విద్యార్థులు ఆసక్తి పొందేలా ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ యశోదమ్మ, పాఠశాల ఛైర్మన్లు నర్సింహులు, మక్బుల్‌ఖాన్, ఉపాధ్యాయులు వెంకటప్ప, వాలంటీర్ నర్సింలు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ మహిళ మృతి

**గద్వాల ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన సంఘటన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామానికి చెందిన పాపమ్మ (55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. 11 రోజు క్రితం పరీక్షలు నిర్వహించగా ఆమె గర్భసంచిలో సమస్య ఉందని వైద్యులు తెలిపారు. దీంతో ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. బుధవారం ఆమెకు గర్భసంచి ఆపరేషన్ చేశారు. గురువారం ఉదయం ఆమె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరుమన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్‌ను వివరణ అడగగా అంతకు ముందే ఆమెకు గర్భసంచిలో సమస్య, ఆస్తమా వంటి సమస్యలు ఉండడంతో విషయాన్ని తెలియజేసి సమస్యలు ఆపరేషన్ చేశామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆపరేషన్ వికటించి మహిళ మృతి అనే సమాచారం వాస్తవం కాదని ఆయన తెలిపారు.

# నయాబ్ తహసీల్దార్‌కు ఘన సన్మానం...

**వంగూరు, మే 18 ప్రభాతవార్త:**వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా నయాబ్ తహసీల్దార్‌గా విధుల్లో చేరిన వెంకటరమణను మండల ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నయాబ్ తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తన సమస్యలుగా భావించి కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి వారికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సన్మానించిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సహాయ కార్యదర్శి బాల స్వామి, కృష్ణ, నరేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

**ఉట్కూర్, మే 18 ప్రభాతవార్త :** పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రోగ్రా ఛైర్మన్ అనకొండ శ్రీనివాస్ సహకారంతో మ 19వ తేదీ శుక్రవారం ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి (ఆధార్ కార్డులో ఉన్న వయసు ఆధారంగా) ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేయబడతాయని తెలిపారు. కావున కంటిచూపు గాని కంటికి సంబంధించిన ఏమైనా వ్యాధులు ఉంటే స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష చేయించుకోగలరని అధ్యక్షులు వై.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కంటిపరీక్షలు చేయించుకునేవారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్‌వెంట తీసుకుని రావాని కోరారు. సంప్రదించాల్సిన సెల్:9394726072, 9014178213, 9963250789, 9440546898, 9542351341లను సంప్రదించవచ్చు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

**మక్తల్, మే 18 ప్రభాతవార్త :** పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీలో భాగంగా ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. కొత్త సూగయ్య రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి పంపిణీ కేంద్రంలో ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు సేవ చేపట్టారు. దాదాపుగా 50 రోజులుగా అంబలి పంపిణీ చేపడుతున్నామని, ఈ నెలాఖరు వరకు అంబలి పంపిణీ ఉంటుందని నిర్వాహకులు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి గుప్తా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారి అగ్గర్ రేఖ, సెక్రెటరీ ప్రసన్న, బొరిశెట్టి పద్మ, సుజాత, లత, జ్యోతి, సుష్మ, సుజాత, జెడి పద్మ, వాణి, లక్ష్మిదేవి, ప్రత్యూష, ఓబుల్‌శెట్టి, అనిత పాల్గొన్నారు.



# పండుగలా ఆత్మీయ సమ్మేళనం..

**- తెలంగాణ వచ్చాకే అభివృద్ధి..**

**- ఎండాకాలంలోనూ నిండుకుండల్లా చెక్‌డ్యాంలు**

**- సీసీకుంట మండలం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



సమావేశానికి హాజరైన కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల



కార్యకర్తల కుటుంబాలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆల దంపతులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యకర్తల కుటుంబ సభ్యులు, నాయకులతో పండుగా ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం సీసీకుంట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో కార్యకర్తల కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో చెక్ డ్యాంలు నిర్మించడంతో నేడు సాగుతో పాటు భూగర్భ జలం పెరిగిందన్నారు. మండే వేసవిలోనూ ఊకచెట్టు వాగుపై నిర్మించిన చెక్ డ్యాంలు నిండు కుండలను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. నేడు చెక్ డ్యాంల వద్ద నీళ్లను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జూన్2 నుంచి దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిన్నచింత కుంట మండల ప్రజల చిరకాల వాంఛ ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి కం చెక్ డ్యాం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. కురుమూర్తి స్వామి గుట్టపైకి బీటీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. కురుమూర్తి స్వామి రాజగోపురం నిర్మించుకున్నామని అనేక గ్రామాలకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు వేసుకున్నట్లు గుర్తుచేశారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధిని ఒక సారి ప్రజలు గమనించాలని, గత ప్రభుత్వాలు ఎందుకు చేయలేదో చర్చించాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడంలేదో ఇక్కడి పార్టీ నేతలు చెప్పాలన్నారు. బీజేపీ దేశానికి, రాష్ట్రానికి, తెలంగాణకు, జిల్లాకు కూడా చేసిందేమీ లేదన్నారు. దేశంలో ఉన్న సంపదను అంబానీ ఆదానీలకు కట్టబెట్టడం, మతతత్వం పేరుతో యువకులను రెచ్చగొట్టడం తప్పా బీజేపీ ఏం చేయదన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పుడొచ్చి ఒక్క అవకాశం ఇవ్వమని అడుగుతున్నారని, మరి 11సార్లు అధికారంలో ఉండి ఎందుకు రైతుబంధు, దళితబంధు, కల్యాణలక్ష్మి లాంటి పథకాలు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అనంతరం కార్యకర్తల కుటుంబాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే ఆల దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 6వేల మంది వరకు వచ్చారని నాయకులు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కో ఆపరేటివ్ చైర్మన్ రాజావరప్రసాద్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలి

**నూతన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవాలి**

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్‌రెడ్డి**

**గద్వాల ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** 2017లో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభమైనప్పుడు లబ్దిదారులు 20 వేలకు పైగా ఉండగా వీరిని ఎ, బి జాబితాలుగా విభజించి, మొదటి (ఎ) జాబితాలో 10800 లబ్దిదారులకు గొర్రెల పంపిణీ జరగక రెండో జాబితాలోని కేవలం రెండు వేల మంది పైచిలుకు వారికి మాత్రమే గొర్రెలను ఇవ్వగా మిగతా ఎనిమిది వేల మందికి పైగా ఇప్పటిదాకా లబ్ది చేకూరలేదని అలాగే గొర్రెల పంపిణీ బహిష్కరించిన వారిని సి జాబితాలో చేర్చారని, 2018 నుంచి ఇప్పటిదాకా గొర్రెల పంపిణీ జరగలేదని కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్నారని, ఈసారైనా జాబితా సిలోని దరఖాస్తుదారులతో పాటు కొత్త వారికి కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ అందజేయాలని, అవకతవకలు జరగకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా గతంలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి నాయకులు ప్రజల దగ్గర నుండి డిడిలు సేకరించి అవకతవకలకు పాల్పడ్డారని అధికారి దృష్టికి తీసుకురాగా ఈసారి మాత్రం ప్రభుత్వం ఎలాంటి డిడిలు తీయకుండా లబ్దిదారుల అకౌంట్‌లో నగదు చూయించి పంపిణీ చేసేటప్పుడు మాత్రం కలెక్టర్ ఖాతాలోకి నేరుగా జమ చేయాలని అన్నారు. ప్రస్తుతానికి కేవలం బి జాబితాలోని లబ్దిదారులకు మాత్రమే వెరిఫై చేస్తున్నామని తెలపగా ఈ సందర్భంగా గొంగల్ల రంజిత్‌కుమార్, సి జాబితాలోని దరఖాస్తుదారులకు ఇవ్వడమే కాక నూతన దరఖాస్తుదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో దరఖాస్తుదారులు ఎలాంటి మోసానికి గురి కావద్దని బ్రోకర్లకు డిడిలు కట్టి ఇవ్వవద్దని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఆలూరు వెంకట్‌రాములు, మునెప్ప, నాగర్‌దొడ్డి కృష్ణ, గోపాల్, అంజి ఆరగిద్ద నరసింహులు, తిరుపతన్న, ఊరబాయి రాముదు, స్వామి, జగదీష్‌లతో పాటు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, నజుముల్లా, ధరూర్ మండల అధ్యక్షుడు రెట్లెంపాడు గోవిందు, గట్టు మండల అధ్యక్షుడు బలరాంనాయుడు, భీమన్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# సహకార సంఘం సమక్షంలో జీలుగ విత్తనాల పంపిణీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** పిఎసిఎస్ కోటకదిర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమక్షంలో గురువారం పిఎసిఎస్ కోటకదిర ఛైర్మన్ ఎ. రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ పాల్గొన్నారు. వరిసాగు చేసి భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరిగి నేలలు సారవంతంగా మారుతాయని తెలిపారు. అదేవిధంగా వీటివల్ల నేలలో నత్రజని శాతం పెరిగి, రసాయనిక ఎరువుల వాడకం 25 నుండి 30 శాతం తగ్గించుకోవచ్చని తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. వీటివల్ల కార్బన్ శాతం పెరిగి నేలలు గుల్లబారుతాయని తద్వారా సూక్ష్మజీవుల ప్రక్రియ మొదలై పైరు బాగా ఎదుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా 65 శాతం సబ్సిడిపై ఈ పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. జీలుగ 30 కేజీలు రూ. 843, జనుము 40 కేజీలు రూ. 1225, పిల్లి పెసర 20 కేజీలు రూ. 703 మహబూబ్‌నగర్ జిల్లాకు 1880 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు 980 క్వింటాళ్ల విత్తనాలను జిల్లాలో గల 36 సెల్ కౌంటర్లకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా అలాట్ చేయడం జరిగింది. కావున రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. విత్తనాలు కావలసిన రైతులు తమ వ్యవసాయ అధికారులను, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇష్రత్ సుల్తానా, ఏఈఓ క్రిష్ణకాంత్, హనీఫ్, పిఏసిఎస్ కోటకదిర ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**గద్వాల ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** గద్వాల రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిస్సార్ పాషా సెక్రెటరీ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు నిస్సార్‌పాషా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు 30 వేల నుండి 50 వేల గౌరవ వేతనం ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పది లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల దగ్గర ఏ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి రేషన్ డీలర్ల థంబ్ ద్వారా సరుకులు షాపులకు దిగుమతి చేయించాలని దిగుమతి హమాలీల ఖర్చు ప్రభుత్వమే భరించాలని, శాశ్వత ఆథరైజేషన్ లైసెన్స్‌లు, రేషన్ డీలర్లకు ఇవ్వాలని, మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రతి క్వింటాలుకు 1 నుండి 3 కేజీల తరుగు ఎగుమతి దిగుమతి చేసే సమయంలో హమాలీలు కొండీలు వాడడం వల్ల కారిపోతున్నాయని ఆ లాస్‌ను ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని ఎడల రాష్ట్ర తెలంగాణ రేషన్ డీలర్ల జాయింట్ యాక్షన్ నాయకత్వంలో జూన్ 5వ తేదీ నుండి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం అధ్యక్షుడు నిస్సార్‌పాషా, సెక్రెటరీ వేణుగోపాల్‌రెడ్డి, ఐజ రాములు, బ్రహ్మానాయుడు, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి సమ్మె వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని 12 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా రేషన్ డీలర్లు భారీ ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న రేషన్ డీలర్లు

# ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..

**- రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:**వందశాతం రైతుల నుంచి ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. గురువారం బాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, మొదంపల్లి, మోతిఘణపూర్, హేమాజీపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి బాలానగర్ మండలంలో ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో వ్యవసాయనికి స్వర్ణయుగంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతుబంధు, బీమా, 24గంటల ఉచిత విద్యుత్, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు లాంటి పథకాలు తీసుకొచ్చి, ధాన్యం కొనుగోలు చేస్తూ అన్నదాతకు భరోసానిచ్చి రైతు సంక్షేమ రాజ్యంగా తెలంగాణ నిలిచిందన్నారు.

కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కమ్మదనం గోపాల్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీచంద్రమౌళి, మాలతియాదిరెడ్డి, నర్మదాలిం గారెడ్డి, ఎంపీటీసీలు రేష్మామల్లేష్, మనోజ్ఞ ప్రతాప్‌రెడ్డి, నాయకులు నగేష్, సువర్ణ, కిషన్‌నాయక్, మనోహర్‌రెడ్డి, శివానంద్‌రెడ్డి, వెంకట్రాములు గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ , ఏవో ప్రశాంత్‌రెడ్డి, ఏఈవోలు నాగరాజు, ప్రత్యూష, సుష్మిత తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీసీసీ చైర్మన్ వాల్యానాయక్

# హోంగార్డు ఆత్మహత్య..

**అచ్చంపేట, మే 18 ప్రభాతవార్త:**అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనలో భాగంగా విధులు నిర్వర్తించిన హోంగార్డు వెంకటేష్ కనిపించకపోవడంతో అచ్చంపేట సర్కిల్ పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. హోంగార్డు వెంకటేష్ ఈగలపెంట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ బందోబస్తు నిమిత్తం అచ్చంపేటకు వచ్చాడు. విధులు నిర్వహించిన అనంతరం మంగళవారం హోంగార్డు వెంకటేష్ గల్లంతయ్యారు. ఆ రోజు నుంచి స్థానిక పోలీసులు సీసీ పుటేజీ ద్వారా గాలింపు చర్యలు చేపట్టగా ఉమ మహేశ్వరం వెళ్లే రహదారిలో ఊసిల్లబండకుంట వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో గురువారం హోంగార్డు వెంకటేష్ మృతదేహాన్ని గుర్తించారు. కరెంట్ వైరుతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారించారు. హోంగార్డు వెంకటేష్ మంగళవారం బందోబస్తు నిర్వహించిన ప్రదేశం నుంచి ఉమామహేశ్వరం గుండ వద్ద వెళ్లి ఊసిల్లబండకుంటలో ఓ బోరు మోటార్ వద్ద కరెంట్ వైరు ను తీసుకొని అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ పుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. మృతుడుకు భార్య జ్యోతి, కుమారుడు రుషివర్మ, కుమార్తె తేజశ్రీలు ఉన్నారు. వెంకటేష్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంటుంది.



హోంగార్డు వెంకటేష్ (ఫైల్)

# వ్యాయామ ఉపాధ్యాయులకు సమావేశం



**నారాయణపేట ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** జిల్లా క్రీడల అధికారి కార్యాలయంలో నారాయణపేట జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. తేదీ 22 నుండి 24 వరకు జరిగే జిల్లా సీఎం కప్ క్రీడల గురించి చర్చించారు. పిఇటిలకు విధులు కేటాయిస్తూ అందరికి కేటాయించిన విధుల ప్రకారం బాధ్యతతో నిర్వహించి జిల్లా సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచారి కోరారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పురుష, మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**ఉట్కూర్, మే 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపడుతున్న సమ్మర్ క్యాంపు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపటేల్ రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం పాఠశాల సన్నద్ధతలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక వాలంటీర్‌ల సహకారంతో సమ్మర్ క్యాంపు కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం ఎంతో శుభపరిణామమని ఇందులో విద్యార్థులు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసించడం జరుగుతుందని చెప్తూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వాలంటీర్ రేవతి, ఉపాధ్యాయులు ఆనంద్, పంచాయతీ సెక్రెటరీ శివలీల, విఆర్ఎ కౌసర్ పాల్గొన్నారు.

# సూర్యుడి ఉగ్రరూపం

## - రోజురోజుకి పెరుగుతున్న ఎండలు






దేవరకద్రలో ఎండకారణంగా తువాల తలపై పెట్టుకొని వెళ్తున్న బాలిక

**దేవరకద్ర,మే 18 ప్రభాతవార్త:** రోజురోజుకి సూర్యుడి ఉగ్రరూపం దాలుస్తున్నాడు.ఎండలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ప్రజలు భానుడి తాపానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఎండలకు భయపడి ప్రజలు మధ్యాహ్నం వేళ భయటకు వెళ్ళే సహాసం చేయడం లేదు.ఉదయం నుండే ఉగ్రభానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు దాదాపు 41 నుండి 43 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.కనిష్ట ఉష్ణోగ్రతలు సైతం తగ్గిగాలిలో తేమశాతం తగ్గడంతో వేడిమికాస్త మరింతగా పెరిగింది.వడగాల్పులు బాగా వీస్తున్నాయి. సూర్య ప్రతాపాన్ని ప్రజలు తట్టుకోలేక పోతున్నారు.వాతావరణం అంతానింపుల కుంపటిగా మారింది.ఉదయం 9 అయిదంటే చాలు సూర్యుడి సుర్రు మంటున్నాడు.ఓపక్క వేడిమి,మరో పక్కఉక్కపోతతో జనంవేడిమికి తల్లడిల్లిపోతున్నారు. సాయత్రం 6వరకు కూడ ఎండ తీవ్రత తగ్గడం లేదు.ఎండల కారణంగా ప్రధాన రహదారులు,కూడళ్ళుజనం లేక వెలవెలబోతున్నాయి.దీంతో ప్రజలు పడే అవస్థలు అన్నిఇన్ని కావు.చిన్నారులు,వృధ్ధులు వేడిమిని తట్టుకోలేక పోతున్నారు. వడదెబ్బల బారిన పడకుండా జనం శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఫ్యాన్లు,కూలర్లు,ఏసీల కింద సేదతీరి ఉపశమనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలుపై ప్రోగ్రాం అధికారులతో సమీక్షా...



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.సుధాకర్‌లాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాత వార్త:** పాలెంలోని జిల్లా వైద్య మరి యు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖలో అమలవుతున్న కార్యక్రమాల అమలుపై ప్రోగ్రాం అధికారులతో జిల్లా వైద్య మరి యు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్‌లాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, వ్యాక్సినేషన్‌కార్యక్రమాలనువక్కగాఅమలు చేయాలని, ఎన్‌సీడీ కార్యక్రమం అమలులోఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని, కంటి వెలుగు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్ధేశించబడిన లక్ష్యాన్ని సాధించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఎన్‌సీడీపీఓ డాక్టర్ కృష్ణమోహన్,డీపీఓ రేనయ్య, నిరంజన్, విద్యాసాగర్, సురేష్, విజయ్‌కుమార్, ప్రవీణ్, సందీప్ ఉన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,మే 18 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 110 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2053 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1419 ధర పలికింది.అలాగే 22 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1489 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1469 ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## మెడికల్ హబ్‌గా మహబూబ్‌నగర్

▸▸ క్యాన్సర్, గుండె జబ్బులకు కూడా స్థానికంగానే చికిత్స

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 18 ప్రభాతవార్త :** ఏదైన అత్యవసర వైద్యం అవసరమైతే హైదరాబాద్‌కు పరుగెత్తాల్సిన దుస్థితి నుంచి సీఎం కెసిఆర్ సహకారంతో నేడు స్థానికంగానే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చేశామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఒకప్పుడు వైద్యం కోసం అవస్థలు పడిన దశ నుంచి నేడు మహబూబ్‌నగంను మెడికల్ హబ్‌గా మార్చుకునే స్థాయికి ఎదిగామని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 32 మందికి రూ. 22,21,000 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్‌నగర్ అంటే ఎవరు పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మార్చి వేశామన్నారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మన జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే విధంగా ప్లాంటు, నిల్వ చేసేవిధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఐసియు పడకలు, అత్యవసర సేవలతో కరోనా రోగులు అద్భుతమైన వైద్యం అందించినట్లు మంత్రి గుర్తు చేశారు. అన్ని రకాల వైద్య సేవలకు జనరల్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు.

**క్యాన్సర్, గుండె మార్పిడికి చికిత్సలు కూడా...** ప్రస్తుతం రూ.500ల కోట్లతో పాత కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె మార్పిడి చికిత్సలు తదితర అత్యధిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. నిమ్స్, ఉస్మానియా,గాంధి ఆసుపత్రి తరహా వైద్య సేవలు స్థానికంగా అందుతాయని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా అర్థరాత్రి అయినా అపరాత్రి అయినా అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## జీఎంఆర్ సుడిగాలి పర్యటన

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే18,ప్రభాతవార్త:** అడ్డాకుల మండలంలో డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మంగలి బాలస్వామి, వాల్మీకి మన్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం మానసిక వైకల్యంతో బాధపడుతున్న మహ్మద్ ఖాజా కుమార్తెను వారి నివాసంలో పరామర్శించారు. ప్రభుత్వం పెన్షన్ ఇచ్చేదాకా ప్రతి నెలా తానే రూ,2వేలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వృద్ధ మహిళ నాగమ్మను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిఎంఆర్ వెంట గంగుల విజయమోహన్‌రెడ్డి,షఫీ అహ్మద్,గంగుల శ్రీనివాస్ రెడ్డి,ఎరుకల బాలయ్య,శేఖర్‌రెడ్డి,నవీన్‌చారి,హనుమంతు,నిరంజన్ గౌరీ పాల్గొన్నారు.



వృద్ధులతో మాట్లాడుతున్న జి మధుసూదన్‌రెడ్డి

# కాంగ్రెస్ పేదల పార్టీ

◆ ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్



మృతురాలి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

**మానవపాడు,మే 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు అండదండగా ఉంటే పార్టీ అని ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మానవపాడు మండలం మద్దూరులో కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న సుజాత మరణిస్తే వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఎవరైతే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారికి భీమా కింద రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి 5 వేల నుంచి ఒక్క లక్ష రూపాయల వరకు ఇస్తుందని అన్నారు. గాయపడిన, మరణించిన వారికి కాంగ్రెస్ అండదండగా ఉంటుందని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రజలకు ఎలా బ్రహ్మరథం పట్టారో ఆ విధంగానే తెలంగాణలో బ్రహ్మరథం పడతారని అన్నారు. అభివృద్ధితో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాలలో ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుంటుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌కుఓటువేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగశిరోమణి,దేవేంద్ర,రామకృష్ణారెడ్డి,కర్ణాకర్‌రెడ్డి, రుక్మా నందరెడ్డి, పద్మనాభరెడ్డి,రాజయ్య,జగన్మోహన్‌నాయుడు,శ్రీను,లక్ష్మన్న పాల్గొన్నారు.

## మొక్కలు లేనిచోట కొత్త మొక్కలను ఏర్పాటు చేయాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



ఎర్రవల్లి సమీపంలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు నీటిని పడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**ఇటిక్యాల,మే18 ప్రభాతవార్త :** అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు లేనిచోట కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి గద్వాల వెళ్లే రహదారి వెంట ఉన్న అవెన్యూ ప్లాంటేషన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కకు నీటిని పట్టారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు లేనిచోట కొత్త మొక్కలు ఏర్పాటు చేసేలా చూసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవ, ఎపిఓ అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మస్తాన్, ఎర్రవల్లి సర్పంచ్ రవి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మే 18 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ దగ్గర వాహనదారులకు, మైనర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆర్‌ఎస్‌ఐ రామకృష్ణ, ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఐ రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనంనడపరాదని,వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనం నడపరాదని, వాహన దారులు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయరాదని, టూ వీలర్స్‌పై ఇద్దరికి మించిప్రయాణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదన్నారు.ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని,డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

◆ మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్, ఎస్సై రామన్‌గౌడ్



ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**వీపనగండ్ల,మే 18 ప్రభాతవార్త:** జూన్‌లో ప్రారంభం కానున్న వానాకాలం పంటలకు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలన్న ఉద్దేశంతో గురువారం వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న మూడు ఫర్టిలైజర్ దుకాణాలలో ఎస్సై రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రం భవాని ప్రసన్న ట్రేడర్స్, క్రాంతి ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఎస్సై రామన్‌గౌడ్, వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ రైతులకునాణ్యమైన విత్తనాలుఅందజేయాలని కొనుగోలు చేసిన ప్రతి పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్‌కి, విత్తనాలకు రశీదులు ఇవ్వాలని, దుకాణాల యజమానులు రైతులకు రశీదులు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు కూడా ప్రభుత్వ గుర్తింపు ఉన్నదుకాణాలలోని కొనుగోలుచేయాలని రైతులకు సూచించారు. యజమానులు ఎక్కువ ధరలకు అమ్మినా చర్యలు తప్పవని తెలియజేశారు.

## రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలి

◆ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బసవరాజ్‌గౌడ్



వినతి పత్రం సమర్పిస్తున్న రేషన్ డీలర్లు

**వీపనగండ్ల,మే 18 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం తహసిల్దార్‌కు రేషన్ డీలర్ల సమ్మె వినతి పత్రాన్ని ఇచ్చినట్లు డీలర్ల సంఘం నాయకులు బస్వరాజ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పంపిణీ సరుకుల నిమిత్తం గౌరవ వేతనం గురించి మాకు రేషన్ డీలర్ల ప్రజా పంపిణీ సరుకుల గురించి గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో తెలంగాణ రేషన్ డీలర్లకు జీవించుటకు వారికి త్వరలోనే గౌరవ వేతనం ఇచ్చే విధంగా త్వరలోనే ఆర్డినెన్స్ ఇస్తామని ప్రకటించారు.కాని నేటికి మాకు గౌరవ వేతనం గురించి ప్రకటన రానందున తెలంగాణ రేషన్ డీలర్ల పిలుపు మేరకు జూన్ 5వ తేదీ నుండి మేము సమ్మెలో పాల్గొనుటకు అనుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి, బస్వరాజ్‌గౌడ్, సువర్ణ రాంబాబుగౌడ్, సింగయ్యశెట్టి, విద్యావతి, డీలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-డీసీసీ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ - కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, మే 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంతో పాటు అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగుతున్న నియంత పాలనను తరిమికొట్టి ప్రజలందరు సుఖ సంతోషాలతో మెలిగే విధంగా సముచిత స్థానం కల్పించి సమన్వయ పాలన తెచ్చుకునేందుకు ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని డీసీసీ జిల్లాఅధ్యక్షులు, అచ్చంపేటమాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఐనోలు గ్రామానికి చెందిన 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని,సబ్బండ వర్గాలప్రజలఅభివృద్ధి, సంక్షేమం మెరుగు పడుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సమ యం ఆసన్నం కావడంతో అభివృద్ధి పనుల పేరిట పల్లెల వైపు పలకులు అడుగులు వేస్తున్నారే తప్ప గత నాలుగు సంవత్సరాల్లో చేపట్టని అభి వృద్ధి ఆరు నెలల్లో ఎలాసాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.మరో సారి గద్దెనెక్కేందుకు ప్రజలనుమభ్య పెట్టిమాయ మాటలతో మోసం చేసేందుకుపాలకులు పన్నాగం పన్నుతున్నారనిఅచ్చంపేట నియోజకవర్గ ప్రజలు ఈ మాయ మాటలను తిప్పి కొటేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఉన్నారు.బీఆర్‌ఎస్‌పార్టీ నుంచికాంగ్రెస్‌లోకి చేరిన నాయకులు,కార్యకర్తలు పార్టీబలోపేతానికికృషి చేస్తూరానున్నఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలోకాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ధాన్యం దిగుమతిలో మిల్లర్లు పేచి పెడితే చర్యలు తప్పవు

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల నుంచి అధికారులు వరి ధాన్యాన్ని సర్టిపై చేసి అలాట్మెంట్ ప్రకారం పంపించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వరి సేకరణలో పేచీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ మోతిలాల్ మిల్లర్లను హెచ్చరించారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామ పరిధిలోని మహాలక్ష్మి పారబైల్డ్ రైస్‌మిల్లులో మిల్లుకు వచ్చిన వరి ధాన్యం సేకరణలో జాప్యం చేస్తున్నారనే సమాచారంతో అదనపు కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను ఆయన పరిశీలించారు. ఏఈఓలు ఇచ్చిన సర్టిపై ఆధారంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే సేకరించి, రైతులకు ఆన్‌లోడ్ రసీదులను అందజేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణకు మిల్లర్లు పేచీలు పెడితే చర్యలు తప్పవన్నారు.

## కామ్రేడ్ ఈర్ల నర్సింహ్మా కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



ఈర్ల నర్సింహ్మా మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** బిజినపల్లి మండలంలోని వెల్గొండ గ్రామంలో బుధవారం రాత్రి సీపీఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఈర్లనర్సింహ్మా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం ఈర్ల నర్సింహ్మా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్గొండ గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆయన మృతి చాల బాధకరమన్నారు. సుదీర్ఘకాలం నిస్వార్థంగా ప్రజా జీవితాన్ని గడిపారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారని ఆయన కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంజుగులలో ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంజుగుల గ్రామంలో ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహద పడుతాయని, క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని, అంతే కాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు



ఫర్టిలైర్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మే 18 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నర్వ మండలంలో ఎస్సై విక్రమ్, వ్యవసాయ అధికారి కలిసి సీడ్స్, ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి షాపుల్లో ఏమైనా నకిలీ విత్తనాలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే సరైన ధృవపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని బిల్ బుక్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తుంటారు. వారికి నకిలీ విత్తనాలు,నాసిరకం ఎరువులు అమ్మి మోసం చేస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మి పట్టుబడిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో ప్రతి ఒక్కరు రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు కూడా విత్తనాలు, ఎరువులు కొనేముందు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకుని విత్తనాలు కొనాలని తెలిపారు. మండలంలోఎవరైనా నకిలీవిత్తనాలు అమ్మితే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో వ్యవసాయ అధికారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని సందర్శించిన మండల అధికారి



శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న మండల అధికారి

**వీపనగండ్ల,మే 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తూముకుంట గ్రామంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కింద నేడు మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి తూముకుంట గ్రామాన్ని సందర్శించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జెసిబితో ఓల్డ్ ఎస్సీ కాలనీలో కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రైనేజీలలో ఉన్న చెత్తను తొలగించి మురికినీరు ప్రవహించేటట్లు చేయాలని ఆదేశించారు. గ్రామంలో మురికి కాల్వల చివరన కమ్యూనిటీ సోకుపిట్లు నిర్మించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వహీద్, సర్పంచ్ చిన్నపాక మానస, మౌలాలి పాల్గొన్నారు. ఆ తర్వాత మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కతలప్ప పాల్గొన్నారు.

## రాష్ట్ర సహకార సంఘం యూనియన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే18,ప్రభాతవార్త:** జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర సహకార సంఘం యూనియన్ చైర్మన్ రాజావరప్రసాద్‌ను మాచారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి,డిప్యూటీ సర్పంచ్‌చిన్నారపల్లి రవి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సీసీకుంట మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు.ఈసందర్భంగా నూతనగా చైర్మన్‌గా బాధ్యతలుచేపట్టిన రాజావరప్రసాద్‌కువారు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ధరూర్,మే 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో సత్యారం రంగన్న (38) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

